**Singers:** S Janaki, B Vasantha, Pitapuram **Music Director:** Pendyala

---

మా కిట్టయ్య పుట్టిన దినము తానె తానారే తానీ  కిలా కిలాని నవ్వెను జగము తానె తానారే తానీ

పిల్లనగ్రోవి వినుము తానె తానారే తానీ నల్లని సామిని కనుము తానె తానారే తానీ

మా పల్లె బృందావనము మా మనసే దేవాలయము తానె తానారే తానీ

మా కిట్టయ్య పుట్టిన దినము తానె తానారే తానీ

నందారే దేవ నందారే నందకుమారా నందారే ॥4॥

నల్లాను అమ్మి పిల్లను జేరి ॥2॥ అల్లారి చేసి చల్లాను దాగి ॥2॥

మురుపెక్కే పిల్లా వలపింత గడుపాని ॥2॥ గొల్లున నవ్వేవు కిట్టయ్య కొంటె కిట్టయ్య

ఎట్టయ్య నీతో ఎట్టయ్య ॥2॥ నందారే దేవ నందారే నందకుమారా నందారే

నల్లనయ్య ఏ ఇల్లు దూరినా ॥2॥ వెన్నముద్దకని వెతికి చూసేవు ॥2॥

వెన్నతో పాటు ఏ కన్నె మనసో ॥2॥ కాజేసి పోతావు కిట్టయ్య దొంగ కిట్టయ్య

ఎట్టయ్య నీతో ఎట్టయ్య ॥2॥ నందారే దేవ నందారే నందకుమారా నందారే

చీరలు దోచి చెట్టేక్కినావు ॥2॥ సిగ్గున భామలు మొగ్గలైనారు ॥2॥

పుట్టేది గిట్టేది బట్టలు లేకనే ॥2॥ బురిడీలు కొట్టేవు కిట్టయ్యా చిలిపి కిస్టయ్యా ఎట్టయ్య నీతో ఎట్టయ్య

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy